ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 07.08.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. చేనేత మన దేశ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని , ఈ కళకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలు చేపడుతుందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
2. రాజ్యసభలో 9 రాష్ట్రాల నుంచి ఖాళీగా ఉన్న 12 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని భారత ఎన్నికల సంఘం ECI ప్రకటించింది. తెలంగాణలో ఒక స్థానానికి ఎన్నిక జరగనుంది.
3. ఖమ్మం - వరంగల్ జిల్లాల మీదుగా కొత్తగా ఏర్పాటు చేయనున్న రైలు మార్గాల అలైన్ మెంట్ లో మార్పులు చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దక్షిణ మద్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కు విజ్ఞప్తి చేశారు.
4. 10 వేల రైల్ ఇంజన్లకు కవాచ్ 4.0 అనే రక్షణ కవచం బిగిచేందుకు కేంద్రం ఆమోదం తెలిపిందని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

**HANDLOOM THUMMALA:**

చేనేత మన దేశ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని, ఈ కళకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలు చేపట్టనుందని రాష్ట్ర చేనేత , జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్ , పీపుల్స్ ప్లాజా లో ఏర్పాటు చేసిన చేనేత ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... చేనేత కార్మికుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను

ధరించి నేతన్నలకు చేయూతనివ్వాలని కోరారు. నేతన్నకు చేయూత పథకం కింద 2024-25 బడ్జెట్ లో 36,133 మందికి లబ్ధి చేకూరడానికి 90 కోట్లు రూపాయలు కేటాయించామన్నారు. అనంతరం 32 మంది చేనేత కళాకారులకు కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డులు ప్రధానం చేసి 25 వేల రూపాయల నగదు పురస్కారం అందించారు.

PN

**CM DAY:**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు . భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న పునర్నిర్మాణం, అభివృద్ధిలో చేనేత ముఖ్యమైన పాత్ర పోషి స్తోందని ముఖ్యమంత్రి ఒక సందేశంలో పేర్కొన్నారు . చేనేత పరిశ్రమ అభివృద్ధికి వివిధ చర్యలు తీసుకుని అంకితభావంతో కృషి చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని భరోసా ఇచ్చారు.

**PN**

**HANDLOOM DAY:**

బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను పునరుద్దరించడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగాన్ని ప్రస్తుతం పరిస్థితుల నుంచి కాపాడాలని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు విజ్ఞప్తి చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర చేనేత రంగం దేశంలోనే స్వర్ణయుగం చూసిందని అన్నారు. ఈ రంగం ప్రాముఖ్యతను గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు అనేక విప్లవాత్మక పథకాలు తీసుకొచ్చారన్నారు. వీటిలో దేశంలోనే మొట్టమొదటిసారిగా 50 శాతం సబ్సిడి అమలు చేసిన చేనేత మిత్ర పథకం కూడా ఉందని అన్నారు.

**PN**

**ECI:**

రాజ్యసభలో తెలంగాణతో సహా 9 రాష్ట్రాల నుంచి ఖాళీగా ఉన్న 12 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని భారత ఎన్నికల సంఘం ECI ప్రకటించింది. ఈ మేరకు పూర్తి స్థాయి ఎన్నికల తేదిలతో కూడిన నోటిఫికేషన్ ఈనెల 14వ తేదిన వెలువడుతుంది. ఈనెల 21వ తేది లోగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ఈనెల 22వ తేదిన నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. ఇదే 26, 27 తేదిల్లోగా నామినేషన్లు ఉపసంహకరించుకోవచ్చు. వచ్చే నెల 3వ తేదిన ఎన్నికలు జరుగుతాయి. బిఆర్ఎస్ ఎంపి కేశవరావు రాజీనామ చేయడంతో రాష్ట్రంలో ఒక సీటు ఖాళీ అయింది.

**NSD**

SCR

తెలంగాణ రాష్ట్రంలో  ఖమ్మం - వరంగల్ జిల్లాల   మీదుగా కొత్తగా ఏర్పాటు చేయనున్న రైలు మార్గాల్లోని అలైన్ మెంట్ లో మార్పులు చేయాలని రెవెన్యూ         శాఖ మంత్రి    పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కు విజ్ఞప్తి చేశారు.   ఈ మేరకు ఆయన సికింద్రాబాద్ రైల్ నిలయంలో అరుణ్ కుమార్ జైన్ తో సమావేశం అయ్యారు. డోర్నకల్ నుంచి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయక్ గూడెం మీదుగా ప్రతిపాదించిన నూతన రైల్వే మార్గం ఖమ్మం జిల్లా పాలేరు లోని నాలుగు మండలాల మీదుగా వెళ్తోందని దీనివల్ల సాగు భూములను రైతులు కోల్పోవలసి వస్తుందని అన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా అలైన్ మెంట్ లో మార్పుచేసి     మరో మార్గంలో రైల్వేలైన్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటి (కుడా) మాస్టర్ ప్లాన్ ను పరిగణలోకి తీసుకొని వరంగల్ నగర బైపాస్ రైల్వే లైన్ ను నిర్మించాలని కోరారు. ప్రస్తుతం సిద్ధం చేసిన రైల్వే మార్గం వల్ల వరంగల్ మాస్టర్ ప్లాన్ దెబ్బతింటుందని     , దీనిని దృష్టిలో పెట్టుకొని అలైన్ మెంట్ మార్చాలని మంత్రి కోరారు.

PN

**<u>పైలెట్ ప్రాజెక్టు</u>**

రాష్ట్రంలో భూ సమస్యలను నూటికి నూరు శాతం పరిష్కరించి రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలిపేందుకు నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ ప్రధాన కార్యదర్శి, నవీన్ మిత్తల్ అన్నారు. ప్రస్తుతమున్న భూయాజమాన్య హక్కు చట్టంలో సాదా బైనామ, విరాసత్ వంటి సమస్యలు పరిష్కరించడానికి నిబంధనలు లేనందున ఈ సమస్యల పరిష్కారం కోసం కొత్త చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించినట్లు తెలిపారు. అందుకే కొత్త చట్టంపై క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేయనున్నట్లు మిత్తల్ తెలిపారు.

PTC, NLG

**CASE:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేడిగడ్డ బ్యారేజిని ఇటీవల సందర్శించిన బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు అనుమతి లేకుండా డ్రోన్ ను ఎగురవేసినందుకు ఆయనపై కేసు నమోదైంది. కాంగ్రెస్ పార్టీ వాదనల విషయంలో ప్రజలకు వాస్తవాలు చెప్పేందుకు గత నెల 26వ తేదిన తారక రామారావు నేతృత్వంలోని బిఆర్ఎస్ నేతల బృందం కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించింది. గోదావరి నది వరద ఉధృతిని పరిశీలించాక తారక రామారావు కొన్ని డ్రోన్ చిత్రాలను సామాజిక మాధ్యమం ఎక్స్ లో పోస్ట్ చేశారు. వలిషేక్ అనే ఒక వ్యక్తి ఇచ్చిన పిర్యాధు మేరకు తారక రామారావుతో పాటు మరో ఇద్దరు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలపై కేసు నమోదైంది.

**PN**

**BJP:**

తెలంగాణ రాష్ట్ర బిజెపి ఆగస్టు 8, 9 తేదీలలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో జాతీయ జెండాను ఎగురవేసి హర్ ఘర్ తిరంగ ' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. కార్యక్రమంలో భాగంగా బిజెపి కార్యకర్తలు జాతీయ నాయకుల విగ్రహాలను , వాటి పరిసరాలను శుభ్రం చేస్తారు. ఆగస్టు 10, 11 తేదీల్లో వారికి నివాళులు అర్పించి , ఆగస్టు 11 నుంచి 13 వరకు అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లు ,

జిల్లా కేంద్రాల్లో తిరంగా యాత్ర చేపడతారు. బీజేపీ మహిళా మోర్చా సభ్యులు ఆగస్టు 12న జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీలు నిర్వహిస్తారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు అండగా నిలిచేందుకు బీజేపీ ఈరోజు రైతు రచ్చబండ కార్యక్రమం నిర్వహించింది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తారామతి పేట గ్రామంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి , మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ పాల్గొన్నారు.

**PN**

**GHMC:**

GHMC కమీషనర్ ఆమ్రపాలి, ఉప మేయర్ శ్రీలత కలిసి ఈరోజు తార్నాక లో మొక్కలు పంపిణి చేశారు. తార్నాక సంక్షేమ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పి. మోహన్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమ ప్రాంతంలో ఉన్న సమస్యలను కమీషనర్ కు వివరించారు. మొక్కలకు జియో ట్యాగింగ్ సర్వే ఆవశ్యకతను కమీషనర్ ఈ సందర్భంగా వివరించి ఈ కార్యక్రమం అమలులో సహకరించాలని కోరారు.

**PN**

**KAVACH 4.0:**

10 వేల రైల్ ఇంజన్లకు కవాచ్ 4.0 అనే రక్షణ కవచం బిగిచేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ కవాచ్ సాధనం రైలు వేగాన్ని దానికదే నియంత్రిస్తుంది. ప్రమాదాలను నివారించడానికి అవసరమైతే బ్రేక్‌లను కూడా వేయగలుగుతుంది. కొత్త ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ... రాబోయే రెండేళ్లలో కవాచ్ ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుంద న్నారు. కవాచ్ వెర్షన్ 4.0కు రైల్వేల పరిశోధనా, రూపకల్పన ప్రమాణిక నిర్ధారణ ఆర్గనైజేషన్ ( RDSO) ఆమోదం తెలిపిందని ఆయన చెప్పారు. రైల్వే ఇప్పుడు దేశవ్యాప్తంగా మిషన్ మోడ్‌లో కవాచ్‌ను ఇన్‌స్టాల్

చేస్తుందని  వైష్ణవ్ చెప్పారు. ఇప్పటి వరకు వెయ్యి  465 కిలోమీటర్ల రైలు మార్గాల్లో , దక్షిణ మధ్య రైల్వేలో 144 లోకోమోటివ్‌లలో కవాచ్‌ను బిగించినట్లు మంత్రి తెలిపారు.

**NSD**

**సంపూర్ణత అభియాస్ షెడ్యూల్డ్ సౌండ్ బైట్**

సంపూర్ణత అభియాన్ కార్యక్రమం కింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు అన్నారు. ఇప్పటి వరకు జిల్లా  వ్యాప్తంగా 2, 400 మట్టి నమూనాలు సేకరించి.. 500 సాయిల్ హెల్త్ కార్డులు అందజేశామని మా భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధికి వివరించారు.

**(సౌండ్ బైట్)**

**PTC, BDKM**

**<u>చెక్కుల అందజేత</u>**

జోగులాంబ గద్వాల జిల్లా , అలంపూర్ నియోజకవర్గం  లోని మనోపాడ్ మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన 75 మంది లబ్ధిదారులకు 75 లక్షల 8 వేల 7 వందల రూపాయల కల్యాణ లక్ష్మి , షాదీ  ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే విజయుడు అందజే  శారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

PTC, జోగులాంబ గద్వాల

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 7th August , 2024**

**SDP : HR** **PAGE NO: 01**

**<u>AI:</u>** NALSAR University of Law in association Law Commission of India is organizing a day-long Conference on Artificial Intelligence (AI) Law and Justice in India on Saturday at University in Shamirpet in Medchal Malkajgiri district. The conference gained significance in view of rapid developments in AI and Law and, adoption of AI in law, Justice and Judicial System. The organisers of the